NATIONAL SENIOR CERTIFICATE EXAMINATION
NOVEMBER 2011

# TELUGU SECOND ADDITIONAL LANGUAGE: PAPER II

Time: 2 hours 100 marks

---

## PLEASE READ THE FOLLOWING INSTRUCTIONS CAREFULLY

1. This question paper consists of 9 pages.

2. Read the instruction to each question carefully.

3. Answer all sections.

4. All answers must be in Telugu.

5. You may use the last four pages of the Answer Book for rough work. Strike off all rough work before handing in your Answer Book.

---

IEB Copyright © 2011

# 1. వ భాగము

## 1.1 వ్యాసం

**ఈ క్రింది ఇచ్చిన వాటిలో మీకు నచ్చిన దానిని ఎన్నుకొని దాదాపు 100-150 పదములు ఉండేటట్లు వ్రాయండి.**

### 1.1.1



పువ్వు వాసన చూస్తున్న బాలుడు

ముక్కు :— మనం ముక్కు ద్వారా గాలి పీలుస్తాం. ఇలా పీల్చిన గాలి ఊపిరి తిత్తులలోకి వెడుతుంది. చెడుగాలి బయటకు వస్తుంది. ముక్కు గాలి పీల్చడానికి, వదలడానికి ఉపయోగిస్తుంది. ముక్కు జ్ఞానేంద్రియంలా కూడా పని చేస్తుంది. ముక్కు ద్వారా వాసన గ్రహిస్తాం. వాసన చూసి వస్తువులను గుర్తించగలమా !

### 1.1.2 ఇండ్లలో వాడిన మురికి నీరు :

ఇండ్లల్లో స్నానానికి, బట్టలుతకడానికి, పాత్రలు వగైరా కడగడానికి ఉపయోగించిన నీరు మురికి నీటికాలువల ద్వారా, కాలువల్లోకి, నదుల్లోకి విడువబడుతుంది. ఈ నీటిలో దోమలు గుడ్లు పెట్టి, వాటి పిల్లలు పెరిగి వృద్ధి చెందుతాయి.

IEB Copyright © 2011

1.1.3 మన తోటల్లో, పొలాల్లో పండే కొన్ని కూరగాయలు, పండ్లు వండకుండానే తినవచ్చు. పండిన అరటి పండ్లు, మామిడి పండ్లు, సీతాఫలం వండకుండానే తింటాం. ఇంకా కొన్ని రకాల కూరగాయలు, ఆకుకూరలు, ఎండినపండ్లు, నూనెగింజలు వండకుండానే తింటాం. ఎందువల్ల ?



ఉసిరి, నిమ్మ, నారింజ ఇంకా కొన్ని ఆకుకూరల్లో విటమినులు, ఖనిజ లవణాలు సమృద్ధిగా ఉంటాయి. వండటంవల్ల ఈ పదార్థాలు నశిస్తాయి.

**[30]**

IEB Copyright © 2011

2. వ భాగము

2.1 ఉత్తరము

ఈ క్రింది ఇచ్చిన 2 ఉత్తరములలో ఒక దానిని ఎన్నుకొని ¾ పేజీ వచ్చేటట్టు వ్రాయండి:

2.1.1 కేప్ టౌన్‌లో ఉన్న మీ నాన్నగారికి, మీ అక్కకు పుట్టిన పాప గురించి చెపుతూ వ్రాయండి.

లేక

2.1.2 మీ బోర్డింగ్ స్కూలు నుండి మిమ్ములను ఒక చారిత్రాత్మిక (హిస్టారిక్) ఎక్స్‌కర్షన్‌కు తీసుకువెళ్ళుతున్నారని మీ నాన్నగారి అనుమతి కోసం వ్రాస్తు ఒక 500 రాండ్లు పంపమని మీ నాన్నగారికి ఉత్తరం వ్రాయండి.

**[30]**

IEB Copyright © 2011

3. వ భాగము

ఈ క్రింది ఇచ్చిన "మా బడి" గురించి చదివి దానిని ⅓ వంతుకు తగ్గించి వ్రాయండి :

## మా బడి

నేను ప్రొద్దున లేచెదను. నా పనులన్నియు తొందరగ చేయుదును. బడిగంట కొట్టకముందే బడికి



పోవుదును. గంట మ్రోగుసరికి పిల్లలము అందరము ఒకచోట చేరుదుము. ఉపాధ్యాయులు, పిల్లలు అందరము కలిసి ప్రార్థన చేయుదుము.

భారతమాతకు, గాంధీతాతకు నమస్కారము చేయుదుము. ఎవరితరగతులకు వారు పోవుదుము.

పంతులుగారు మాకు పాఠములు చెప్పుదురు. నల్లబల్లపై సుద్దముక్కతో వ్రాయుదురు. మేము మా పలకలపై దానిని చూచివ్రాయుదుము. పలకలు పంతులుగారి బల్లపై పెట్టుదుము. వారు వానిని చూచి తప్పులు దిద్దుదురు.

IEB Copyright © 2011

తరువాత మాకు నోటిలెక్కలుచెప్పెదరు. కూడికలు, తీసివేతలు చేయుదుము. చింతగింజలు లెక్కపెట్టి సంచులలో పోయుదుము.

ఆటగంట కొట్టెదరు. పిల్లలము అందఱము బయటకు వెళ్లుదుము. ఇష్టమువచ్చిన ఆటలు ఆడుకొందుము. గంతులు వేయుదుము. మఱల గంటకొట్టగనే లోపలికి పోవుదుము. పంతులుగారు క్రొత్తప్రశ్నలు వేయుదురు. మేము పలకలపై జవాబులు వ్రాయుదుము.

పదిగంటలకు బడి వదలిపెట్టుదురు. ఇండ్లకుపోయి అక్కయ్యలతో, తమ్ములతో ఆడుకొందుము.

మధ్యాహ్నము రెండు గంటలకు మఱల బడికి పోవుదుము. పంతులుగారు పాటలు, పద్యములు, కథలు చెప్పుదురు. ఎక్కములు చెప్పింతురు. మట్టితో బొమ్మలు చేయింతురు. మా తరగతి పిల్లలము అందఱము ఒక్కచోట ఆడుకొందుము.

**[20]**

IEB Copyright © 2011

4. వ భాగము

4.1 "బాలు వీరుడు" కథను చదివి ఈ క్రింది ప్రశ్నలకు జవాబులు వ్రాయండి :

# బాల వీరుడు

పూర్వము ఒక రాజు ఉండెను. అతని పేరు కంసుడు. అతడు చాల చెడ్డవాడు.

కంసుని చెల్లెలు దేవకీదేవి. ఆమె భర్త వసుదేవుడు. వారికి పుట్టిన బిడ్డల వలన తనకు అపాయము కలుగునని విని, కంసుడు దేవకిని వసుదేవుని చెరసాలలో పెట్టెను.

ఒకనాటి అర్ధరాత్రి దేవకీదేవి ఒక అందమైన బాలుని కనెను. ఆ విషయము కంసునికి తెలిసిన చంపునుగదా! అందు చేత వసుదేవుడు ఆ బాలుని వ్రేపల్లెకు చేర్చుటకు బయలుదేరెను.

వెంటనే చెరసాల తాళములు ఊడెను. కావలి వాండ్రు నిద్రపోవుచుండిరి. వసుదేవుడు చెరసాల నుండి ఊరి వెలుపలికి వచ్చెను. యమునానది అతనికి దారి ఇచ్చెను. వసుదేవుడు వ్రేపల్లె చేరి ఆ బాలుని యశోదకు ఇచ్చెను. ఆమె అల్లారుముద్దుగా ఆ బాలుని పెంచుచుండెను. ఆ బాలుడే శ్రీకృష్ణుడు.



ఒకనాడు పూతన అను రాక్షసి మారువేషమున యశోద ఇంటికి వచ్చెను. ఆ రాక్షసి కృష్ణునకు విషముపాలు ఇచ్చెను. చిన్నికృష్ణుడు పాలతోపాటు ఆ రాక్షసి ప్రాణములను కూడ పీల్చెను. వెంటనే అది అరచి చచ్చెను.



ఒకనాడు చిన్నికృష్ణుని ఉయ్యాల తొట్టిలో పెట్టిరి. గోపికలు వేడుకలు చేసిరి. అప్పుడు శకటాసురుడు అను రాక్షసుడు చిన్నికృష్ణుని ఎత్తుకొని పోవుటకు వచ్చెను. కృష్ణుడు వానిని కనిపెట్టి కాలితో ఒక తన్ను తన్నెను. ఆ దెబ్బతో వాడు కుప్పగా కూలి చచ్చెను.



చిన్నికృష్ణునికి వెన్న మీగడలు ఎంతో ఇష్టము. కృష్ణుని అన్న బలరాముడు. వారు ఇద్దరు మధురకు పోయి కంసునితో యుద్ధముచేసిరి. కృష్ణుడు కంసుని చంపెను. తల్లిని తండ్రిని చెరనుండి విడిపించెను. అందరు ఆనందించిరి.

4.1.1 కంసుడు చెల్లెలు మరియు చెల్లి భర్త పేర్లేమి?

4.1.2 వసుదేవుడు ఆ బాలుని ఎక్కడకు చేర్చెను?

4.1.3 ఆ బాలుని ఎవరు పెంచుతున్నారు? ఆ బాలుని పేరేమి?

4.1.4 పూతన అనే రాక్షసి మారువేషములో వచ్చి ఏమి చేసింది?

4.1.5 శకటాసురుడుని కృష్ణుడు ఏం చేశారు?

(5 × 2 = 10)

IEB Copyright © 2011

4.2 ఈ క్రింది పదములకు వ్యతిరేక పదములు వ్రాయండి :

4.2.1 చెడ్డ ______________

4.2.2 రాత్రి ______________

4.2.3 నిద్ర ______________

4.2.4 లోపల ______________

4.2.5 ఇష్టము ______________ (5 × 2 = 10)

**[20]**

**Total: 100 marks**

IEB Copyright © 2011